
AP 4PG 12 - 2- 2026 THURSDAY qxp_Layout 1 12-02-2026 06:38 AM Page 1

విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రీబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
గురువారం 12 ఫిబ్రవరి 2026



# పెన్నా అహోబిలం దేవాదాయ భూముల్లో అక్రమంగా ఎర్ర మట్టి దందా





- దేవాలయ భూములను సైతం వదలడం లేదు
- పట్టపగలే అక్రమంగా మట్టి తరలింపు
- ధర్మకర్త పదవి కోసం అగ్రవర్ణులు, సామాజిక వర్గం మధ్య చితికిన పోరు
- అదే అదునుగా ఎర్రమట్టి దోపిడి లేపిన అక్రమార్కులు

ఉరవకొండ, ఫిబ్రవరి 11 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం ఉరవకొండ మండలం పెన్నా అహోబిలంలో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి భక్తులకు ఆధ్యాత్మిక దైవంగా, వెలసినటువంటి పెన్నా అహోబిలం ఆలయం సమీపంలో తెలుగు తమ్ముళ్లు అక్రమాలకు ఆరులు చేస్తూ ఆఖరికి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ భూములను కూడా వదలకుండా పట్టపగలే అక్రమ ఎర్రమట్టి దందాకు తెరలేపారు. అయితే దేవాదాయ శాఖ కౌలు వేలం భూముల్లో రైతులు వ్యవసాయం చేస్తూ కౌలు చెల్లిస్తూ ఉంటారు. కౌలుదారుల నుండి వచ్చిన పన్నులతో ఆలయ ధూప దీప నైవేద్యాల కోసం ఖర్చు చేస్తూ అభివృద్ధి చేయాల్సి ఉంటుంది. అయితే దేవాలయానికి మాత్రం కౌలు భూముల నుండి వచ్చే ఆదాయమే ప్రధానం కాగా, తెలుగు తమ్ముళ్లు మాత్రం అక్రమ ఎర్రమట్టి దందా వ్యవహారం జోరుగా సాగిస్తూ దేవాలయ భూములను యదేచ్ఛగా కొల్లగొడుతు అక్రమంగా సొమ్మును చేసుకుంటున్నారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎర్ర మట్టిని తరలించకూడదని నిబంధనలు పెట్టి పలు కాన్ఫరెన్స్లో , సమావేశాల్లో చెప్పినప్పటికీ భూగర్భ గనుల శాఖ నుండి (మైనింగ్ కార్యాలయం నుండి)కానీ ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ పార్టీ పేరు చెప్పుకుంటూ ఆలయ భూముల్లో ఎర్రమట్టిని అక్రమంగా జెసిబి లు తో తవ్వి వాణిజ్య వ్యవహారాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ ఎర్రమట్టి వ్యవహారంపై ఎవరైనా ప్రశ్నిస్తే పార్టీ పేరు చెప్పుకుంటూ, ప్రజా ప్రతినిధులు పేరు చెప్పుకుంటూ ప్రజలను అధికారులను బెదరగొట్టి అక్రమ మైనింగ్ వ్యవహారం సాగిస-్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు తెలుస్తోంది, దాంతో ఆలయ అభివృద్ధి కోసం కేటాయించిన దేవాలయ భూములు సైతం దురాక్రమణకు గురి అవుతున్నాయి. అక్రమ ఎర్రమట్టి వ్యవహారంతో దేవాలయ భూములను కౌలుకు చేయడానికి రైతులు ముందుకు రావడం లేదంటే ఈ అక్రమ ఎర్రమట్టి వ్యవహారం ఏ స్థాయిలో జరుగుతోందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇదిలా ఉండగా ఇటీవల పెన్నోబిలం ఆలయం ధర్మకర్త కోసం అగ్రవర్ణాలకు, సామాజిక వర్గానికి మధ్య చితికిన పోరులో అదే అదునుగా అక్రమదారులు ఎర్రమట్టిపై కన్నేశారు. కాగా పెన్నాహోబిలం బ్రహ్మోత్సవాల సమయంలో నాయకులు ఫోటోలకు ఫోజులిస్తూ హడావుడి చేస్తూ అతి భక్తిని ప్రదర్శిస్తున్నారే తప్ప కానీ దేవాలయ భూములు పరిరక్షించాల్సిన బాధ్యత పార్టీ నియోజకవర్గ నాయకులకు వంట పట్టడం లేదని స్థానికులు ఒకరికి ఒకరు బహిరంగగా చర్చించుకుంటున్నారు. దేవాదాయ కౌలు భూముల్లో అడ్డగోలుగా అక్రమంగా మట్టిని తరలిస్తూ వ్యవసాయం చేయడానికి వీలుకాని రీతిలో పెద్ద పెద్ద గుంతలు తవ్వి ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తూ ఆలయ భూముల్లో మట్టి దోపిడీకి పాల్పడుతూ లక్ష్మీ నరసింహ స్వామికి నామాలు పెట్టి పట్టపగలే ఎర్ర మట్టిని తరలించి లక్షలాది రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారు. ఎలాంటి మైనింగ్ అనుమతులు లేకుండా నిత్యం ట్రాక్టర్లతో అక్రమంగా ఎర్ర మట్టిని తరలించి ప్రభుత్వానికి గండి కొడుతున్నారు. మరి ఆలయ సన్నిధిలో ఇంత జరుగుతా ఉన్నా కూడా కనీసం ప్రభుత్వ ఉన్నత అధికారులు చర్యలకు ఉపక్రమించడం లేదు. విషయం ఏమిటంటే నియోజకవర్గంలో స్థానిక ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పి ఏ అధికారులతో నైనా పనిచేయించేది మేమే పర్యవేక్షించేది మేమే అని బహిరంగంగా ప్రగల్బాలు పలుకుతూ హడావుడి చేస్తూ యదేచ్ఛగా ఎర్రమట్టి అక్రమ మైనింగ్ కు పాల్పడంతో అధికారులు భయపడి ఈ సమస్య మాకెందుకు అన్నట్టుగా భయపడి అక్రమ మైనింగ్ అడ్డుకట్టు వేయడం లేదని దాంతో ఎర్ర మట్టి అక్రమ మైనింగ్ జోరుగా సాగిస్తున్నారని స్థానికులు వాపోయారు. ఈ అక్రమ ఎర్రమట్టి వ్యవహారంపై ఉన్నతాధికారులు దృష్టి సాధించి పెన్నాహోబిలం దేవాలయ భూములను పరిరక్షించాలని మండల వ్యాప్తంగా ప్రజలు,స్థానిక కోరుతున్నారు

## ధర్మవరం లో ఘనంగా జాబ్ మేళా నిర్వహణ -- 75 మందికి ఉద్యోగాలు




ధర్మవరం, ఫిబ్రవరి 11 (అనంత ప్రభ)

ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం జాబ్ మేళా ఘనంగా నిర్వహించబడింది. ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఉ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి చొరవతో, సంపూర్ణ సహకారంతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించబడిందని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. యువతకు నైపుణ్యాధారిత ఉపాధి కల్పనలో భాగంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో ఈ జాబ్ మేళా ఒక ముఖ్యమైన కార్యక్రమమని ఆయన పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ, ప్రతిభావంతులైన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధతో నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.

యువత అభివృద్ధి కోసం మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి మార్గదర్శకత్వంలో అనేక కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 12 మంది ప్రతిభావంతులైన యువతలకు గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్లో ఉచిత బ్యాంకింగ్ కోచింగ్ అందించడం జరుగుతోందని, అలాగే లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ ద్వారా 25 మంది యువతలకు ఉచిత ఐఏఎస్ శిక్షణ కల్పించబడుతోందని హరీష్ బాబు వెల్లడించారు. అదేవిధంగా జాబ్ మేళాల ద్వారా ఇప్పటివరకు సుమారు 2,400 మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి కృషి విశేషమని ఆయన తెలిపారు. ఈరోజు నిర్వహించిన జాబ్ మేళాకు 12 కంపెనీల ప్రతినిధులు హాజరై నియామక ప్రక్రియ నిర్వహించారు. సుమారు 149 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా, వారిలో 75 మంది వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగింది. ఉద్యోగాలకు ఎంపికైన యువతకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి తరఫున హరీష్ బాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశ-ారు. ధర్మవరం నియోజకవర్గంలోని యువతకు ఉపాధి, శిక్షణ, అభివృద్ధి అవకాశాలు కల్పించడంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తున్నారని ఆయన కొనియాడారు. దీ ధర్మవరం యువత భవిష్యత్తు మెరుగుపడాలనే లక్ష్యంతో మంత్రి సత్య కుమార్ యాదవ్ చేపడుతున్న కార్యక్రమాలు నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతున్నాయని హరీష్ బాబు పేర్కొన్నారు.

ఈ యొక్క జాబ్ మేళ కార్యక్రమంలో కళాశాల ప్లేస్మెంట్ అధికారి బాల జోషి, నైపుణ్యాభివృద్ధి జిల్లా ప్లేస్మెంట్ అధికారి తేజకుమార్, సీడాప్ ప్లేస్మెంట్ అధికారి నారాయణ స్వామి, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సిబ్బంది మరియు సీడాప్ సిబ్బంది ఎంప్లాయిమెంట్ అధికారి మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకునేలా జిల్లా ఎస్పీని కలుస్తాం - యం.యం.డి.ఏ

అనంతపురం, ఫిబ్రవరి 11 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో యం.యం.డి.ఏ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు అనంతపురం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇమామ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 సంవత్సరమునకు సంబంధించి ఓ ఛానల్ క్యాలెండర్ లో ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ (యం.యం.డి.ఏ) సంస్థ బిజెపి నాయకులు అని ఆ పార్టీ కి మద్దతు తెలిపినట్లు క్యాలెండర్ లో తమ ఫోటో లు, పేర్లు తప్పు గా ప్రచురించడం జరిగింది. ఈ విషయం పై ఆ చానల్ రిపోర్టర్ తో మాట్లాడగా యాడ్ డిజైన్ తయారీ సమయంలో తప్పు జరిగిందని ఆ రిపోర్టర్ క్షమాపణ కోరడం జరిగింది. దీనికి సంబంధించిన పోస్ట్ పై కొంతమంది సమాజంలో తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక సోషల్ మీడియాలో బిజెపి నాయకులు అంటూ షేర్ చేస్తూ సమాజంలో సంఘానికి, తనకు ఉన్న పరువు, ప్రతిష్టను తన రాజకీయ ఎదుగుదలను దెబ్బతీయడానికి కొంతమంది దుష్ప్రచారం చేయడం పై ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై తాను కాంగ్రె పార్టీలో చేరినట్లు తెలిపారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు ఓ సైనికుడిలా తనమీద నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలు విజయవంతంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ మందుకు వెళ్తా తప్ప ఇలాంటి దుష్ప్రచారాలకు బయటపడేది లేదు అంటూ ఆయన మీడియాతో మండిపడ్డారు. ఈ విధంగా మైనార్టీ సంఘం పై, తన పై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న వారిపై జిల్లా ఎస్పీ గారి దృష్టికి తీసుకొని వెళ్లి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతామని మీడియా ముఖంగా తెలిపారు. అదేవిధంగా శ్రీ సత్యసాయి జిల్లా యం.యం.డి.ఏ అధ్యక్షుడు సయ్యద్ రోషన్ జమీర్ మాట్లాడుతూ మీడియా ద్వారా పూర్తిగా ఖండించారు. ఓ ఛానల్ రిపోర్టర్ తప్పిదం వల్లే ఇతర పార్టీ ఫోటోలలో మా ఫోటోలు తప్పుగా ప్రచురించడం జరిగింది. పై ఫోటోలకు యం.యం.డి.ఏ. సంస్థ నాయకులకు ఎటువంటి సంబంధం లేదు. ఇది తెలియక కొంతమంది యం.యం.డి.ఏ. సంస్థ యొక్క ప్రతిష్ఠ ను దెబ్బతిసే విధముగా బిజెపి పార్టీ కి మద్దతు తెలిపినట్లు తప్పుగా అర్థం చేసుకొని వివిధ సోషల్ మీడియాలలో వ్యవస్థాపక అధ్యక్షుడు అయిన అనంతపురం కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు ఎదుగుదలను ఓర్వలేక ఆయన పై దుష్ప్రచారం చేస్తున్నారు. దీనిని ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ సంస్థ తరుపున పూర్తిగా ఖండిస్తున్నాము అని యం.యం.డి.ఏ. నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.యం.డి.ఏ. వ్యవస్థాపక అధ్యక్షుడు, అనంతపురం కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు యం.యం.డి.ఇమామ్, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ రోషన్ జమీర్, హాజీ బషీర్ అహ్మద్, కలీం, నూర్ ముహమ్మద్, భాష తదితరులు పాల్గొన్నారు




## అట్టహాసంగా మహా శివోత్సవం ఏర్పాట్లు



అనంతపురం, ఫిబ్రవరి 11 (అనంత ప్రభ)

రాష్ట్ర ముఖ్యమంతి చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో కూటమి ప్రభుత్వం మరియు అనంతపురం ప్రజల ఆయురారోగ్య ఐశ్వర్యాలతో క్షేమంగా ఉండాలని సంకల్పంతో నగరంలో మహాశివరాత్రి రోజున మహా శివోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపీఐఐసి డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్ తెలిపారు. అరుణాచలేశ్వరుని కళ్యాణం ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటిసారిగా జరుగుతోందన్నారు. అనంతపురంలో తొలిసారిగా జరుగుతున్న 10800 శివలింగాల అభిషేకంలో పాల్గొనాలని, అరుణాచలేశ్వరుని కళ్యాణం కనులారా తిలకించాలని భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పాస్ ల పంపిణీ ఇప్పటికే పూ-ర్తయిందని తెలిపారు. భక్తుల నుండి వస్తున్నా స్పందన చూసాక, ముందుగా అనుకున్న 10800 శివలింగాలకు అందనంగా మరో ఐదువేల శివలింగాలను తెప్పిస్తున్నట్టు లక్ష్మీ ప్రసాద్ పేర్కొన్నారు. భక్తులు ఇంకా ఎక్కువ వచ్చినా కూడా, ప్రతి ఒక్కరు కనీసం ఒక గ్లాస్ పాలతో అయినా శివుడికి అభిషేకం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అభిషేకానికి కావలసిన పూజా సామాగ్రిని ఉచితంగా అందిస్తున్నామన్నారు. భక్తుల కోసం అల్పాహారం, త్రాగునీటి సౌకర్యాలను ఏర్పాటు చేశామన్నారు. అరుణాచలేశ్వరుని కళ్యాణోత్సవ అనంతరం, అరుణాచల దేవస్థాన ఆచారం ప్రకారం ఏక హా-రతి, నక్షత్ర హారతి, నందిహారతి లాంటి అనేక హారతులతో పాటు మహా మంగళహారతి కార్యక్రమం ఉంటుందని ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్ తెలిపారు

## అవినీతి అధికారిని విధుల నుంచి తొలగించాలి
## నాడు నేడు నిధులు దుర్వినియోగంపై ఆర్ జె డి గారికి వినతి



పుట్టపర్తి, ఫిబ్రవరి 11 (అనంత ప్రభ)

కొత్తచెరువులోని డీఈవో కార్యాలయశీ కి వచ్చిన రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆర్ జె డి గారికి డి ఓ గారికి అవినీతి అక్రమాలు పాలపడినటువంటి హెచ్ఎం గారిపై పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర గారు వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ లేపాక్షి మండలం, చోళసముద్రం గ్రామంలో వుండు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్.ఎం.గా పనిచేస్తున్న .సుధామణి అను వారు చోళసముద్రం జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలకు ప్రభుత్వము వారు నాడు-నేడు పథకం క్రింద మంజూరైన విధులు అన్నియూ సక్రమంగా వినియోగించకుండా పక్కదారి మల్లించారు. ప్రభుత్వము పాఠశాల అభివృద్ధి కొరకు రూ. 44,29,631 రిలీజ్ చేయడం జరిగింది వీటిలో దాదాపు 10 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు చేసినారు. మిగిలిన మొత్తం అంతయూ హెచ్.ఎం.సుధామణి గారు తమ సొంతానికి ఉపయోగించుకొన్నారు. కావున పాఠశాల అభివృద్ధి పాటుపడి అవినీతి అక్రమాలకు పాల్పడినటువంటి వారిని తక్షణమే విదుల నుంచి తొలగించి కాజేసిన విధులను వారి నుండి రికవరీ చేసి పాఠశాల అభివృద్ధికి ఉపయోగించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, దామోదర్, దివాకర్లు పాల్గొన్నారు

## శ్రీ సత్యసాయి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శిగా నారా కొండయ్య నియామకం



ధర్మవరం, ఫిబ్రవరి 11 (అనంత ప్రభ)

భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శిగా నారా కొండయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించి ప్రోత్సహించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి కి, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి, శ్రీ సత్యసాయి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు సోమల ప్రకాష్ నాయుడు కి, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు కి, నారా కొండయ్య ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ని నారా కొండయ్య మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం హరీష్ బాబు, నారా కొండయ్యను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,... పార్టీపై నిబద్ధతతో, రైతు సంక్షేమంపై అంకితభావంతో పనిచేసే నాయకులను పార్టీ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుంది. నారా కొండయ్య కిసాన్ మోర్చా కార్యదర్శిగా నియమితులవడం రైతు సమస్యల పరిష్కారానికి మరింత బలాన్నిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు సంక్షేమ పథకాలను గ్రామ స్థాయికి చేరవేసే బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తారని నమ్ముతున్నాను. ధర్మవరం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, రైతుల అభివృద్ధికి ఆయన సమిష్టిగా పనిచేస్తారని ఆశిస్తున్నాను అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నారా కొండయ్య మాట్లాడుతూ,...

బీజేపీ సీనియర్ నాయకుల సూచనలు, సలహాలను పాటిస్తూ ధర్మవరం నియోజకవర్గంలో ముఖ్యంగా మండల స్థాయిలో పార్టీ బలోపేతానికి, రైతుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తన నియామకానికి కారకులైన జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నారా కొండయ్యకు అభినందనలు తెలిపారు.

AP 4PG 12 - 2- 2026 THURSDAY qxp_Layout 1 12-02-2026 06:39 AM Page 2



## యాడికిలో కాలువల సమస్యలపై వినతి



యాడికి, ఫిబ్రవరి 11 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని పలు కాలనీల్లో కాలువలు తగ్గుబడిపోవడంతో రోడ్లపై నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాతకుట్ల బాలు మాదిగ తెలిపారు. లాలెప్ప కాలనీ, గౌతమి స్కూల్ సమీపంలో కాలువలు నిండిపోవడంతో వాహనదారులు, పాదచారులకు సమస్యలు ఏర్పడుతున్నాయని చెప్పారు. శివాలయం నుంచి వచ్చే నీటిని పైప్ ద్వారా మళ్లించాలని, కాలువలను ఎత్తు పెంచి మరమ్మతులు చేయాలని, శుభ్రపరిచిన చెత్తను వెంటనే తొలగించాలని అధికారులను కోరారు. వెంటనే చర్యలు తీసుకొని ప్రజల ఇబ్బందులను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి హామీ పనులపై సమావేశం



యాడికి, ఫిబ్రవరి 11 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో వీరరాజు, ఏపీఓ మద్దిలేటి ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ (గ్రామీణ ఉపాధి హామీ పథకం)పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల పురోగతి, కార్మికులకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు, వేతనాల చెల్లింపుల స్థితి తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.అదేవిదంగా పనులు నాణ్యతతో పాటు సమయానికి పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు

## ఆత్మ హత్య చేసుకోపోయిన మహిళను ప్రాణాలు కాపాడిన వంశీ హాస్పిటల్. డాక్టర్. విజయపాల్ రెడ్డి



అనంతపురం, ఫిబ్రవరి 11 (అనంత ప్రభ)

అనంతపురం నివాసి అయిన ఇరువై తొమ్మిది (29) ఏళ్ల మహిళ క్లోరో డి.పి (క్లోరఫీరిఫోస్ 1.5% డి.పి) 50-100జి. యం నీళ్ళల్లో కలుపుకొని తమ జీవితం పైన విరక్తి చెందిన ఆత్మ హత్యచేసుకోవాలని తాగడం జరిగింది. హుటాహుటిన వంశీ హాస్పిటల్, అరవింద్ నగర్ మొదటి క్రాస్ కి తీసుకొని రావడం జరిగింది.

ఆమెకి రక్తహీనత, ప్లేట్‌లెట్స్ కణాలు పడిపోవడం, బీపీ పడిపోవడం, మూత్రం, కాలేయంలో ఇన్ఫెక్షన్, పచ్చ కామెర్లు ఉండడంతో సమయస్ఫూర్తి తో యం. ఐ. సి. యు(ఐసీయూ) లో చేర్చారు. ఆర్ టి (రైల్స్ ట్యూబ్) ద్వారా కడుపు శుభ్రపరిచడం, ఔషధాలు, ఇనోట్రోప్స్, ఇతర చికిత్స ఇవ్వడంతో పరిస్థితిని నియంత్రించారు. మంచి వైద్యం, నిరంతర పర్యవేక్షణతో వ్యక్తి పూర్తిగా కోలుకొని, బీపీ స్థిరంగా ఉండడంతో డిశ్చార్జ్ చేశారు.ఆ మహిళా బంధువులు డాక్టర్. విజయపాల్ రెడ్డ్ కీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఇస్వి గ్రామంలో ఘనంగా 102వ ఉరుసు ఉత్సవాలు మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి దర్శనం



ఆదోని, ఫిబ్రవరి 11 (అనంత ప్రభ)

కర్నూలు జిల్లా ఆదోని తాలూకా పరిధిలోని ఇస్వి గ్రామంలో నిర్వహిస్తున్న 102వ వార్షిక ఉరుసు మహోత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఉరుసు వేడుకలకు హాజరై దర్గా వద్ద దర్శనం చేసుకున్నారు.

విజయదేవకిన శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ హర్షావలి ఖాద్రియా,
శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ నూరే మహమ్మద్ ఖాద్రియా,
శ్రీశ్రీశ్రీ హజరత్ సయ్యద్ నభి రసూల్ ఖాద్రియా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రజలందరికీ శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు.

ఉరుసు సందర్భంగా దర్గా పరిసర ప్రాంతం భక్తులతో కిటకిటలాడింది. దర్గా కమిటీ సభ్యులు, మత పెద్దలు, గ్రామ పెద్దలు సమన్వయంతో ఏర్పాట్లు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో అనుభవించారు.

ఉరుసు మహోత్సవాలు సామరస్యానికి ప్రతీకగా నిలుస్తూ గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని మరింత పెంపొందిస్తున్నాయి

## అగ్నికి ఆహుతైన అరటి తోట



యాడికి, ఫిబ్రవరి 11 (అనంత ప్రభ)

పెద్దవడుగూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన రైతు ప్రభాకర్ రెడ్డి అరటి తోట అగ్నికి ఆహుతైన ఘటనను అధికారులు పరిశీలించి తక్షణమే పరిహారం అందించాలని ఏపీ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ గ్రామ సమీపంలోని కొండ ప్రాంతంలో గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టడంతో ప్రమాదవశాత్తు ప్రభాకర్ రెడ్డి అరటి తోటకు మంటలు అంటుకున్నాయని తెలిపారు. ఈ ఘటనలో తోటలోని డ్రిప్ ఇరిగేషన్ స్ప్రింకర్లు, వ్యవసాయ పైపులు, ఇతర పరికరాలు పూర్తిగా కాలిపోయి భారీ నష్టం వాటిల్లిందన్నారు. బాధిత రైతు దాదాపు రూ.10 లక్షల వరకు నష్టం జరిగినట్లు రైతు సంఘం నాయకులకు వాపోయినట్లు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు మరియు ప్రమాదాల కారణంగా నష్టపోయిన పండ్ల తోటల రైతులకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అదినారాయణ, రంగస్వామి, అదిరంగారెడ్డి, ఉసేన్ పీరా, రంగనాయకులు, అల్లాబకాష్, నాగేంద్ర, శేషగోపాల్, రామాంజీనేయులు, సుంకయ్య తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛ ధర్మవరం లక్ష్యంగా సూర్య హైస్కూల్‌లో మొక్కల నాటకం



ధర్మవరం, ఫిబ్రవరి 11 (అనంత ప్రభ)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి ప్రేరణతో దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు ప్రజలను భాగస్వాముల్ని చేయాలనే లక్ష్యంతో ప్రారంభమైన ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమ స్ఫూర్తితో, అదే భావజాలాన్ని ధర్మవరం నియోజకవర్గంలో విస్తృతంగా అమలు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ఆదేశాల మేరకు హరిత ధర్మవరం -- స్వచ్ఛ ధర్మవరం లక్ష్యంగా భారీ స్థాయిలో మొక్కల నాటే కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 10,000 మొక్కలు నాటే మహత్తర లక్ష్యంతో చేపట్టిన ఉద్యమానికి కొనసాగింపుగా బుధవారం ధర్మవరం పట్టణంలోని సూర్య హైస్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పాల్గొని, పాఠశాల కరస్పాండెంట్ నరేంద్రబాబు, పాఠశాల సిబ్బందితో కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించి, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,... పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ గారి పిలుపు మేరకు ప్రారంభమైన ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రజల్లో పర్యావరణంపై చైతన్యం పెంచుతోందని అన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి మార్గదర్శకత్వంలో ధర్మవరం నియోజకవర్గాన్ని పచ్చదనంతో నింపేందుకు విస్తృత స్థాయిలో మొక్కల నాటే కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.

పర్యావరణ సమతుల్యత, భవిష్యత్ తరాల సంక్షేమం కోసం చెట్ల పెంపకం అత్యంత అవసరమని, మొక్కలను నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నరేంద్రబాబు, గీతాంజలి రిటైర్డ్ ఎంప్లాయిస్ పెన్షన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చలపతి గారు, సీతారామయ్య గర్ల్స్ జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ సీతారామయ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, పేరెంట్స్ స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు కళాశాల ప్లేస్మెంట్ అధికారి బాల జోషి, నైపుణ్యాభివృద్ధి జిల్లా ప్లేస్మెంట్ అధికారి తేజకుమార్, సీడాప్ ప్లేస్మెంట్ అధికారి నారాయణ స్వామి, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సిబ్బంది మరియు సీడాప్ సిబ్బంది ఎంప్లాయిమెంట్ అధికారి మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదోనిలో టిడిపి ఆధ్వర్యంలో భారీగా సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ 58 మంది లబ్ధిదారులకు రూ.27,63,678 విలువైన చెక్కుల అందజేత



ఆదోని, ఫిబ్రవరి 11 (అనంత ప్రభ)

ఆదోని పట్టణంలో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు కార్యాలయంలో ఈరోజు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆదోని టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో, ఉమాపతి నాయుడు అన్నగారు స్వయంగా లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ,

"ప్రజలు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ వారికి నిజమైన అండగా నిలుస్తోంది. ఈరోజు మొత్తం 58 మంది లబ్ధిదారులకు రూ.27,63,678 విలువైన చెక్కులు అందించడం జరిగింది. ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఈ సహాయం పెద్ద ఊరటగా మారింది" అని తెలిపారు. ఇప్పటివరకు కూడా అనేక మంది బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందించినట్లు వెల్లడించారు. ప్రజల కష్టసమయంలో ప్రభుత్వం తోడుగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొంటూ, అవసరమైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ద్వారా సహాయం అందేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ--వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఆదోనిలో టిడిపి ఆధ్వర్యంలో భారీగా సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ 58 మంది లబ్ధిదారులకు రూ.27,63,678 విలువైన చెక్కుల అందజేత



ఆదోని, ఫిబ్రవరి 11 (అనంత ప్రభ)

ఆదోని పట్టణంలో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు కార్యాలయంలో ఈరోజు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆదోని టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో, ఉమాపతి నాయుడు అన్నగారు స్వయంగా లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ,

"ప్రజలు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ వారికి నిజమైన అండగా నిలుస్తోంది. ఈరోజు మొత్తం 58 మంది లబ్ధిదారులకు రూ.27,63,678 విలువైన చెక్కులు అందించడం జరిగింది. ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఈ సహాయం పెద్ద ఊరటగా మారింది" అని తెలిపారు. ఇప్పటివరకు కూడా అనేక మంది బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందించినట్లు వెల్లడించారు. ప్రజల కష్టసమయంలో ప్రభుత్వం తోడుగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొంటూ, అవసరమైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ద్వారా సహాయం అందేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ--వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చశ్రీశైలం పుణ్యక్షేత్రానికి బయలుదేరిన వెళ్లిన శివ భక్తులు



కూడేరు, ఫిబ్రవరి 11 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని జయపురం గ్రామ శివ భక్తులు గత 42 రోజులుగా ఆధ్యాత్మికంగా శివమాలను ధరించి భక్తిశ్రద్ధలతో శ్రీశైల దర్శన నిమిత్తం మండల దీక్ష ముగించుకొని జయపురం నుండి శ్రీశైల పుణ్యక్షేత్రానికి బయలుదేరి వెళ్లారు

## కూడేరు లో విద్యుత్ దీపాలను వెలిగించిన మండల ప్రజా పరిషత్ అధికారులు



కూడేరు, ఫిబ్రవరి 11 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలో బుధవారం రోజున గ్రామపంచాయతీ సహకారంతో మండల పరిషత్ అధికారులు, బుధవారం రోజున నూతన విద్యుత్ దీపాల ను వెలిగించారు. ఇటీవల ఫిబ్రవరి 6వ తేదీన "అనంత ప్రభ" దినపత్రికలో "వెలుగని (విద్యుత్) వీధి దీపాలు"అనే శీర్షికతో ప్రచురితమైన కథనం మేరకు స్పందించిన మండల ప్రజా పరిషత్ అధికారులు గ్రామపంచాయతీ సర్పంచ్ సహకారంతో కూడేరు మండల కేంద్రంలో విద్యుత్ విధి దీపాలను వెలిగించారు

## హత్య కేసును ఛేదించిన హిందూపురం టు టౌన్ పోలీసులు...



హిందూపురం, ఫిబ్రవరి 11 (అనంత ప్రభ)

గత వారం టు టౌన్ పరిధిలోని నింకంపల్లి సమీపంలో హిందూపురం న్యూ హస్నాబాద్ కు చెందిన సుహెబ్ ను కత్తితో హత్య చేసి పాడుపడిన బావిలో పడేసి పెట్రోల్ పోసి నిప్పంటించిన స్నేహితులు మహమ్మద్ ముల్లాఖాన్, మరో మైనర్ బాలుడు....

హత్య చేసిన మహమ్మద్ ముల్లాఖాన్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన టు టౌన్ పోలీసులు....

హత్యకు ఉపయోగించిన కత్తి, సెల్ ఫోన్, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు..

## తలారి రంగయ్య కు, కృతజ్ఞతలు తెలిపిన కుందుర్పి మండల కన్వీనర్, పార్టీ నాయకులు



అనంతపురం, ఫిబ్రవరి 11 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు జిల్లా కేంద్రంలోని మాజీ పార్లమెంట్ సభ్యులు కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయకర్త, డాక్టర్ తలారి రంగయ్య ని వారి స్వగృహం నందు, జిల్లా అనుబంధ విభాగాలలో నూతనంగా ఎంపిక కాబడిన కొందరు పార్టీ నాయకులు,మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలు బొకేలతో, ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమం లో భాగంగా కుందుర్పి మండల కన్వీనర్, హనుమంత రాయుడు, ఏనుముల దొడ్డి గ్రామ సర్పంచ్, విజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు, మఠం. భీమప్ప,జిల్లా వికులాంగుల విభాగం అధ్యక్షులు, కురుబ. పాతలింగ, మేధావి విభాగం అధ్యక్షులు, బాబు మల్లికార్జున, పోలేపల్లి, వసంత, (డాక్టర్స్ విభాగం,)నూతనంగా ఎంపిక కాబడిన, వారిలో, గంగాధర్, దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మంత్రి నారా లోకేశ్ శుభవార్త
## రూ.1200 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల

ఆదోని, ఫిబ్రవరి 11 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యార్థులకు రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీపి కబురు అందించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.1200 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బకాయిల విడుదలకు సంబంధించి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయంపై టిడిపి ఏపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి గడ్డా ఫక్రుద్దీన్ బుధవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, ఎన్నికల ముందు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు.

ముందుగా "తల్లికి వందనం" పథకం ద్వారా ప్రతి ఇంట్లో ఉన్న ప్రతి విద్యార్థికి లబ్ధి చేకూర్చామని పేర్కొన్నారు. గత వైఎస్సార్సీపీ



ప్రభుత్వంలో "అమ్మ ఒడి" పథకానికి అనేక నిబంధనలు పెట్టి, అన్ని కుటుంబాలకు పూర్తి స్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎటువంటి అనవసర నిబంధనలు లేకుండా అర్హులైన ప్రతి విద్యార్థికి లబ్ధి అందిస్తోందని స్పష్టం చేశారు. ఇప్పుడు రూ.1200 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదలతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు భారీ ఊరటనిచ్చినట్టైందని గడ్డా ఫక్రుద్దీన్ తెలిపారు.

## ఆదోని జిల్లాకోసం అసెంబ్లీలో గళమెత్తాలి ఎమ్మెల్యే డా. పార్థసారథి మాట నిలబెట్టుకోవాలి!

ఆదోని, ఫిబ్రవరి 11 (అనంత ప్రభ)

ఆదోని జిల్లాకోసం అసెంబ్లీలో స్పీకర్ పోడియం వద్ద నిలబడి గట్టిగా పోరాడాలని ఆదోని ప్రాంత ప్రజల తరపున మేము డిమాండ్ చేస్తున్నాము. ఆదోని జిల్లా కోసం ఆమరణ దీక్ష చేస్తానని ప్రకటించిన ఎమ్మెల్యే డా. పార్థసారథి ప్రస్తుతం ఈ అంశంపై స్పందించకపోవడం శోచనీయం.

ప్రజలకు ఇచ్చిన హామీకి కట్టుబడి, ఆదోని జిల్లా ఏర్పాటు విషయంలో స్పష్టమైన వైఖరితో ముందుకు రావాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేస్తున్నాము. ఆదోని జిల్లా సాధన కోసం గత ఆరేళ్లుగా నిరంతర పోరాటం కొనసాగుతోంది. జేఏసి ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి గత 90 రోజులుగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నాము. వెనుకబడిన ఆదోని ప్రాంత ప్రజల ఆకాంక్ష అయిన జిల్లా ఏర్పాటే మా ప్రధాన లక్ష్యం.

గత 70 సంవత్సరాలుగా పాలకుల నిర్లక్ష్యానికి గురైన ఆదోని ప్రాంతం, జిల్లా హోదా ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధించగలదు. ముఖ్యమంత్రి



చంద్రబాబు నాయుడు ఒప్పించి, ఆదోని జిల్లా ఏర్పాటు చేయించవలసిన బాధ్యత పాలక, ప్రతిపక్షాలపై సమానంగా ఉంది.

అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు అసెంబ్లీ మరియు శాసన మండలి సమావేశాల్లో ఆదోని జిల్లా కోసం గట్టిగా పోరాడాలి. లేకపోతే ప్రజలు తగిన రాజకీయ తీర్పు ఇవ్వడం ఖాయం అని హెచ్చరిస్తున్నాము.

ఎ. నూర్ అహ్మద్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆదోని జిల్లా సమితి సభ్యుడు, ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ

## ఇసుక అక్రమ రవాణాను అరికడతాం

పుట్టపర్తి, ఫిబ్రవరి 11 (అనంత ప్రభ)

బుధవారం రోద్దం, పరిగి మండలాల్లోని ఇసుక ప్రాంతాలను జిల్లా ఎస్పీ గారు పరిశీలించడంతోపాటు , పరిగి పోలీస్ స్టేషన్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిజిస్టర్లు, కేసు రికార్డులు, అలాగే పెండింగ్లో ఉన్న కేసుల స్థితి దర్యాప్తు పురోగతిని స్టేషన్ అధికారుల నుండి ఎస్పీ గారు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో పరిధిలో నేరాల యొక్క పరిస్థితులపై ఆరాతీశారు. ఇటీవల కాలంలో పరిగి రోద్దం మండలాలలోని సమీపంలో పెన్నా నది పరివాహక ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని తమ దృష్టికి రావడంతో బుధవారం జిల్లా ఎస్పీ గారు ఆ ప్రాంతాలను పరిశీలించి ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయాల్సిన తరుణంలో తీసుకోవాల్సిన చర్యలపై సిఐ రాఘవన్, ఎస్సై లు రంగడు యాదవ్, వీరాంజనేయులతో కలిసి చర్చించారు.







## కోడిగుడ్డు జుట్టుకు రాసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు

గుడ్డు సులభంగా పొందగలిగే ఆహారం ఇది మీ జుట్టు సమస్యను అధిగమించడానికి మంచి పరిష్కారం. జుట్టుకు కోడిగుడ్డు రాసుకోవడం వల్ల జుట్టు రాలిపోకుండా నిరోధించడమే కాకుండా మీ జుట్టుకి కావసిన అనేక పోషక విలువలు అందిస్తుంది. ముఖ్యంగా పోషకాలు, బయోటిన్ మరియు బి-కాంప్లెక్స్ విటమిన్లు కోడి గుడ్డు లో లభిస్తాయి ఇవి మీ జుట్టును మూలాల నుండి బలోపేతం చేసి కొత్త జుట్టును పరగడానికి సహాయపడుతుంది మరుయు జుట్టును ఒత్తుగా చేస్తుంది.

కోడిగుడ్డు జుట్టుకు రాసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు

కొన్నిసార్లు జుట్టు మధ్యలో విరిగిపోతుంది తెగిపోతూ ఉంటుంది. ఈ కారణంగా జుట్టు పెరగడం ఆగిపోతుంది. ఈ పరిస్థితిలో కోడి గుడ్డు లో ఉండే పచ్చసొన జుట్టుని దృఢంగా చేయడానికి సమర్థవంతంగా పనిచేస్తుంది ఎందుకంటే గుడ్డు పచ్చసొనలో ఉన్న లుటిన్ జుట్టును దృడంగా చేసి జుట్టు తెగిపోకుండా కాపాడుతుంది.

జుట్టు ప్రకసవంతగా చెస్తుంది

జుట్టు పెద్దదిగా దట్టంగా మరియు బలంగా ఉంటే సరిపోదు జుట్టు ఒత్తుగా దృఢంగా ఉండటంతోపాటు జుట్టు తేమగా ప్రకాశవంతంగా కలిగి ఉండటం కూడా అవసరం. జుట్టులో మెరిసే కారణంగా జుట్టు ఆకర్షణగా అందంగా కనిపిస్తుంది. దీని కోసం మీరు తరచూ బ్యూటీ పార్లర్ లేదా సెలూన్‌కి వెళ్లి వివిధ ఉత్పత్తులకు డబ్బు ఖర్చు చేస్తారు కానీ దాని ప్రభావం కొన్ని రోజులు మాత్రమే ఉంటుంది. అదే సమయంలో జుట్టుకి రసాయనాలు వాడడం ద్వారా జుట్టు సహజ ప్రకాశాన్ని కోల్పోతుంది. ఈ సందర్భంలో జుట్టుకి కోడిగుడ్డు రాసుకోవడం వల్ల ఈ సమస్యను సహజంగానే చాలావరకు పరిష్కరించుకోవచ్చు. కోడి గుడ్డు తెల్ల సోనలో ఉండే ప్రోటీన్ మీ జుట్టును పోషించి ఆరోగ్యకరమైన షైన్‌ని ఇస్తుంది.

జుట్టు రాలడాన్ని నివారిస్తుంది

జుట్టుకు 70 శాతం ప్రోటీన్ అవసరమని . ఈ సందర్భంలో గుడ్లలోని ప్రోటీన్ మీ జుట్టుకు జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తుంది. ఇది మీ జుట్టు నిర్మాణంలో దెబ్బతిన్న కెరాటిన్ నయం చేసి జుట్టు రాలడాన్ని నివారిస్తుంది

గుడ్డు తెల సోన



కోడి గుడ్డు లో ఉన్న తెల్ల సోనలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో నియాసిన్, రిబోఫ్లేవిన్, మెగ్నీషియం, పొటాషియం మరియు సోడియం వంటి ఖనిజాలు ఉంటాయి ఇవి జుట్టు పెరగడానికి సహాయపడతాయి. జిడ్డుగల జుట్టు ఉన్నవారు కోడి గుడ్డు లో ఉన్న తెల్లసొన మాత్రమే వాడాలి ఎందుకంటే ఇది మీ జుట్టు చర్మంపై ఉండే జిడ్డు ఉత్పత్తిని నియంత్రించడానికి సహాయపడుతుంది.

గుడ్డు-పచ్చసొన

గుడ్డు పచ్చసొన కూడా ప్రోటీన్ అధికంగా ఉంటుంది (తెలుపు కంటే తక్కువ). బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు ఫోలిక్ ఆమ్లం యొక్క గొప్ప మూలం. గుడ్డు పచ్చసొనలో ఉన్న కొవ్వు జుట్టును బాగా కండిషన్ చేస్తుంది. పొడి మరియు ఎక్కువ తేమ లేని జుట్టు ఉన్నవారు కోడిగుడ్డు పచ్చసొన వాడాలి.

మొత్తం గుడ్డు

పచ్చసొన మరియు తెల్లసొనలో రెండూ ప్రోటీన్ యొక్క మంచి మూలం అయినప్పటికీ, గుడ్డు తెలుపు మరింత పోషకమైనది. మీరు మొత్తం గుడ్లను ఉపయోగిస్తే, మీరు పచ్చసొన మరియు గుడ్డు యొక్క రెండింటి ప్రయోజనాన్ని పొందుతారు. సాధారణ మరియు మిశ్రమ జుట్టు ఉన్న మహిళలకు మొత్తం గుడ్ల వాడితే మంచిది.

## త్రిఫల చూర్ణం తీసుకుంటే అందం, ఆరోగ్యం- దాన్ని ఎలా తీసుకోవాలంటే?

అజీర్తి సమస్యలు వేధిస్తున్నాయా? రాత్రి నిద్ర తర్వాత జుట్టు రాలిపోవడం జరుగుతుందా? మొహం మీద ఎప్పుడు మొటిమలు వస్తూ ఇబ్బంది పెడుతున్నాయా? కావిటీస్ తో బాధపడుతున్నారా? అధిక బరువు కూడా వేధిస్తుందా? ఈ సమస్యలన్నింటికి ఒక్కటే పరిష్కారం. అదే ఆయుర్వేదంలోని త్రిఫల చూర్ణం. ఎన్నో ప్రయోజనాలు కలిగిన గొప్ప మూలికల పదార్థం. జీర్ణకోశ సమస్యల దగ్గర నుంచి దంతాలు పుచ్చిపోకుండా కాపాడే వరకు ఇది అన్ని విధాలుగా ఉపయోగపడుతుంది. వ్యాధులని తగ్గించి దీర్ఘాయువుని పెంచేందుకు దీన్ని తీసుకోవచ్చుని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.

### త్రిఫల అంటే ఏంటి?

అమలాకి, బిభితాకి, హరితకి అనే మూడు ఆయుర్వేద మూలికల పొడి ఈ త్రిఫల చూర్ణం. ఆయుర్వేదం ప్రకారం వాటా, పిత, కఫ దోషాలని ఇది సమతుల్యం చేస్తుంది. శక్తివంతంగా అనారోగ్యాలు లేకుండా చురుకైన జీవితాన్ని గడిపేందుకు త్రిఫల చూర్ణం సహాయపడుతుంది. అమలాకి అంటే ఉసిరి. కాలేయ పనితీరుని నియంత్రిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. బిభితాకి కఫ దోషాన్ని సమతుల్యం చేస్తుంది. పెద్ద పేగుని శుభ్రపరుస్తుంది. శ్వాసకోశ వ్యవస్థని కాపాడుతుంది. హరితకిలో యాంటీ మైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. జీర్ణవ్యవస్థని మెరుగుపరచడానికి సహాయపడతాయి.

### ఎలా తీసుకోవాలి?

త్రిఫల పొడి, క్యాప్స్యూల్, ద్రవ రూపంలో లభిస్తుంది. ఏది ఎంచుకున్నా మంచిదే. మౌత్ వాష్, చర్మ సంరక్షణ లేదా జుట్టు సంరక్షణ కోసం ఉపయోగించాలని అనుకుంటే దాన్ని పొడి రూపంలో తీసుకోవాలి. రుచి నచ్చకపోతే క్యాప్సూల్స్ గా తీసుకోవచ్చు. దీని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..

వ్యర్థాలని తొలగిస్తుంది: పేగుల్లోని విష వ్యర్థాలని తొలగించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియని మెరుగుపరుస్తుంది. రోజంతా శక్తి పుష్కలంగా ఉంటుంది. పెద్ద పేగు శుభ్రపడటం వల్ల అధిక బరువు తగ్గించేందుకు సహాయపడుతుంది.



గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది: త్రిఫల చూర్ణం తీసుకోవడం వల్ల శరీరంలోని హానికరమైన చెడు కొలెస్ట్రాల్ స్థాయిలని తగ్గిస్తుంది. ధమనుల్లో ఫలకం ఏర్పడకుండా అడ్డుకుంటుంది. అధిక రక్తపోటుని తగ్గించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఊబకాయం, మధుమేహం వల్ల కలిగే గుండె సమస్యల నుంచి రక్షిస్తుంది.

కంటికి మేలు: కంటి శుక్లం, దృష్టి లోపం, గ్లకోమా వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. త్రిఫల చూర్ణాన్ని రోజూ తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది: యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, టానిన్లు, ఫినాల్స్, పాలీఫెనాల్స్, ఫైటో కెమికల్స్ తో పాటు ఇతర పోషకాలు అధికంగా ఉన్నాయి. యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల జలుబు, దగ్గు, సాధారణ ఇన్ఫెక్షన్లు, అలర్జీలని నయం చేసేందుకు సహాయపడుతుంది. తెల్ల రక్తకణాల స్థాయిని పెంచుతుంది.

ఐబీఎస్ కి చికిత్స: ఇరిటేటబుల్ బవెల్ సిండ్రోమ్(ఐబీఎస్) చికిత్సకి కొన్ని సందర్భాల్లో ఉపయోగపడుతుంది. మలబద్ధకం సమస్య ఉంటే దీన్ని తీసుకోవచ్చు. ఒకవేళ అతి-సారం ఇబ్బంది పెడుతుంటే మాత్రం ఈ చూర్ణం తీసుకోకపోవడమే ఉత్తమం.

దంత సమస్యకి నివారిణి: యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కలిగిన త్రిఫల చూర్ణం తీసుకోవడం వల్ల దంతాలు పుచ్చిపోకుండా కాపాడుతుంది. చిగురు వాపుని తగ్గిస్తుంది. దీని మౌత్ వాష్ గా తీసుకుంటే నోటి ఇన్ఫెక్షన్స్ ని నివారిస్తుంది.

జుట్టు పెంచుతుంది: జుట్టు ఆరోగ్యానికి ఇది చాలా చక్కగా ఉపయోగపడుతుంది. ఈ చూర్ణాన్ని కొబ్బరి నూనెతో కలిపి తలకు, జుట్టుకి బాగా పట్టించాలి. ఒక గంట తర్వాత తేలికపాటి షాంపుతో శుభ్రం చేసుకోవాలి. వారానికి రెండు సార్లు ఈ రెమిడీని ప్రయత్నిస్తే మీరు మంచి ఫలితాలు చూస్తారు.

## మొఘల్ చక్రవర్తులకు ఎందు అల్లం అంటే ఎందుకంత ప్రేమ?



ఎండు అల్లాన్ని మొఘల్ చక్రవర్తులు సౌంత్ లేదా సోంత్ అని పిలుస్తారు. ఇప్పటికీ చాలా రాష్ట్రాల్లోని ప్రజలు దీన్ని అలానే పిలుస్తారు. భారతీయ సుగంధ ద్రవ్యాల్లో ఇది కూడా ఒకటి. మొఘలులకు ఎండు అల్లం అంటే ఎంతో ఇష్టం. వండిన ప్రతి వంటకంలోనూ దీన్ని వేసి వండాల్సిందే. ఇది చైనాలో పుట్టిందని చెబుతారు, కానీ కొంతమంది దీని పుట్టిల్లు భారత దేశమే అంటారు. ఎండు అల్లం వాడడం అనేది ఐదు వేల సంవత్సరాల నుంచి ప్రారంభమైందని చరిత్రకారులు చెబుతారు. క్రీస్తుపూర్వం ఏడు - ఎనిమిది శతాబ్దాలలో రచించిన ఆయుర్వేద గ్రంథం 'చరక సంహితం'లో 'హరిద్వర్గ' అధ్యాయంలో ఈ సోంత్ ప్రస్తావన ఉంది. చైనా నుండి భారతదేశానికి వచ్చిన బౌద్ధ సన్యాసి షాహియాన్ తన పుస్తకంలో కూడా అల్లం గురించి వివరిస్తూ చైనా, భారత దేశంలో దాని సాగు గురించి రచించాడు. ఈ రెండు దేశాల వల్లే అల్లం ప్రపంచ దేశాలన్నింటికీ వ్యాప్తి చెందింది. ఇప్పుడు భారతదేశం అల్లం ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంది. అమెరికా, సౌదీ అరేబియా వంటి దేశాలకు మన దేశం నుంచే ఎగుమతి అవుతోంది అల్లం.మొఘల్ చక్రవర్తులు మన దేశాన్ని పరిపాలించిన కాలంలో అక్బర్ చక్రవర్తి ఆగ్రాలో అల్లాన్ని అధికంగా పండించేలా చేశారు. అలాగే అక్కడి నుంచి లాహోర్‌కు కూడా రవాణా చేసేవారు. ఎండు అల్లానికి పెద్ద మార్కెట్ అప్పట్లో లాహోర్లో ఉండేదని చెబుతారు.

### ఆయుర్వేదంలో ముఖ్య పాత్ర




ఆయుర్వేదంలో పొడి అల్లానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. దీన్ని చాలా ఔషధాలలో ఉపయోగిస్తారు. పొడి రూపంలో, కషాయం రూపంలో, మాత్రల రూపంలో, లేహ్యం రూపంలో కొన్ని సంవత్సరాలుగా ఆయుర్వేదంలో దీన్ని ఉపయోగిస్తున్నారు. ఆయుర్వేద గ్రంథం చెబుతున్న ప్రకారం ఎండు అల్లం పొడి గుండెకు మేలు చేస్తుంది. రక్తస్రావాన్ని నివారిస్తుంది. క్యాన్సర్ నిరోధకంగా కూడా పనిచేస్తుంది. ఆహారంపై ఆసక్తి కలిగేలా చేస్తుంది. అందుకే ఎండు అల్లాన్ని రోజూ ఉపయోగించమని సూచిస్తుంది ఆయుర్వేదం.

### ఎండు అల్లంతో ఇంటి చిట్కాలు



1. కడుపులో మంటగా ఉన్నప్పుడు అల్లం పొడిని కాస్త గోరువెచ్చని నీటిలో కలుపుకుని తాగితే వెంటనే ఆ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.
2. గొంతు నొప్పి లేదా తలనొప్పి చికిత్స కోసం కూడా దీన్ని ఉపయోగించవచ్చు. ఎండు అల్లం పొడిని పేస్టులా తయారు చేసి తల పైన అప్లై చేసుకున్నా, గొంతు పైన అప్లై చేసుకున్నా నొప్పి తగ్గుతుంది.
3. జలుబు నుండి వెంటనే ఉపశమనం కలగాలంటే ఎండు అల్లం పొడిలో కాస్త బెల్లం కలిపి భోజనం చేశాక తినాలి.
4. బరువు తగ్గాలనుకునే వారికి కూడా పొడి అల్లం చాలా మేలు చేస్తుంది. దీనిలో థర్మోజెనిక్ ఏజెంట్లు అంటే వేడిని పెంచే పదార్థాలు ఉంటాయి. ఈ అల్లం పొడి శరీరంలోని కొవ్వుని కాల్చి బరువు తగ్గడానికి సాయం పడుతుంది.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యాడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-వైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి-ప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com